# Word Bible College
## &Theological Research Institute

# క్రొత్త నిబంధన ప్రామాణిక గ్రంథములు

## Canon of New Testament

Subject for B.Th/B.D

# క్రొత్త నిబంధన ప్రామాణిక గ్రంథములు

## Canon of New Testament

**By.Rev.Dr. K.Noah. Director- Word Bible College**

కేనన్ అనునది గ్రీకు పదం. అనగా సమూహము, కొన్ని పుస్తకముల కలయిక అని అర్థం. అంటే క్రొత్త నిబంధన సంఘం కోసం సేకరించిన 27 గ్రంథముల కలయిక. వీటిని క్రొత్త నిబంధన వ్రాతప్రతులు అని పిలుస్తారు. దీని చరిత్ర ఈ గ్రంథములను సేకరించిన విధానములను అనుసరించ తెలుసుకోవచ్చును. కేనన్ అని పిలిచే ఈ పదమును ప్రామాణిక గ్రంథములు అని చెప్పవచ్చు. ఒక నియమావళికి, ప్రమాణానికి నిలిచిన పుస్తకాలు అని అర్థం. ప్రామాణిక గ్రంథములు అంటే సంఘం తన బహిరంగ ఆరాధనలో ఉపయోగించుకునేందుకు ఆమోదించబడినవి. మరొక అర్థం చూస్తే దైవ ప్రేరణ మూలముగా వ్రాయబడినవి. అందరూ అంగీకరించు తమ విశ్వాసానికి ఆధారాలుగా స్వీకరించిన పుస్తకాలు ఈ ప్రామాణిక గ్రంథములు. దైవ ప్రేరణను పూర్తిగా అర్థం చేసుకోవాలంటే క్రొత్త నిబంధన ప్రామాణిక గ్రంథముల విషయం స్పష్టంగా తెలుసుకోవాలి.

## లేఖనముల పట్ల క్రొత్త నిబంధన దృక్పదము

ఆది సంఘము అధికారికమైన లేఖనాలుగా పాత నిబంధనను పరిగణించనది. అయితే అప్పటికి పాత నిబంధన గ్రంథముల అమరిక (కేనన్) పూర్తి కాలేదు. సంఘంలో మరికొన్ని పవిత్రమైన వ్రాతలు కూడా వాడుకలో ఉన్నాయి.ప్రభురాత్రి భోజనమును గురించిన విధానము ప్రభువు వలన పొందినదిగా ఎంచబడినది. కొన్ని నీతి బోధలు కూడా అంతే(1 కొరింథి. 7:10, 12:25, 11:23 పోల్చి చూడండి) ఈ సంప్రదాయాన్ని సువార్తల రచనా సమయంలో కూడా అనుసరించడం జరిగినది. పౌలు మరణం తర్వాత కొద్ది కాలానికే అపో॥ పౌలు వ్రాసిన లేఖలు అన్నింటినీ(క్రీ.శ 80,85 ప్రాంతంలో) ఒక సంపుటిగా క్రోడీకరించి సంఘాలలో వాటికి ఒక ఉన్నత స్థానమును ఇచ్చారు. ఈ సంవత్సరాలలో వేరే పవిత్రలేఖనాల ప్రస్తక్తి ఏదీ లేదు. దైవ ప్రేరేపితముగా తనంతట తాను చెప్పుకున్న క్రొత్తనిబంధన పుస్తకము ప్రకటన గ్రంథము ఒక్కటే. మిగతా పుస్తకాలు దేనిలోనూ సత్య సంప్రదాయాన్ని నిలబెడుతున్న గ్రంథముగా చెప్పడం కనిపించదు.

## సంఘ పితరులు

2వ శతాబ్దం ఆరంభం.......మత్తయి,మార్కు,లూకా సువార్తలలో ఉన్న సమాచారాన్ని కలిగియుండి నిర్మాణంలో కొంత వేరుగా ఉన్నా కొని వ్రాత ప్రతులు గురించి క్లెమెంట్ అనే వ్యక్తి క్రీ.శ.90లో ప్రస్తావించాడు. ఇతనికి యోహాను సువార్తల గురించి తెలియదు. పాసియాస్ అనే సంఘ పితరుడు సువార్తల గురించి ఖచ్చితమైన సమాచారమేదీ ఇవ్వలేదు. సుమారు క్రీ.శ. 115 నుండి 135 ప్రాంతంలో పోలికార్పు మొదటి సారిగా మత్తయి సువార్త అస్సటికి ఉనికిలో ఉన్న విషయాన్ని వ్రాశాడు. సంఘ పితరులకు పౌలు లేఖల సంపుటాన్ని గురించి తెలుసు గానీ, వాటిని లేఖనాలుగా ఎంచి వాటిలోని మాటలను వీరు ఉదాహరించినట్లు కనిపించదు. వారి వ్రాతలను బట్టి పాత నిబంధన లేఖనాలకు, క్రైస్తవ రచనలకు మధ్య బేధాన్ని ఆ కాలంలో చక్కగా గుర్తించినట్లు తెలుస్తున్నది. ప్రామాణికాలని ఆమోదం చెందిన క్రొత్త నిబంధన పుస్తకాలతో పాటు ప్రమాణికం కాని గ్రంథాలను కూడా సంఘపితరులు తమ వ్రాతలలో తెలియజేశారు. ఈ విధంగా ఆ కాలం నాటికి క్రొత్త నిబంధన ప్రమాణిక గ్రంథాలను ఇతర పవిత్ర సాహిత్యం నుండి వేరు చేసి చూడడం జరుగలేదు.

### ప్రామాణికత నిర్ణయాలు - ఆరంభం 2,3 శతాబ్దాలు

దుర్బోధకులు బయలుదేరినప్పటినుండి క్రైస్తవుల వ్రాతల యొక్క దైవాధికారం ఏమిటి?అనే ఆలోచనలు మొదలయ్యాయి. ఉదాహరణకు సినోహువాడైన మార్సియస్ అను మహాశయుడు రోమ్ సంఘము నుండి క్రీ.శ 150లో

విడిపోయాడు. పాతనిబంధనలోని సృష్టి కర్త దేవుడు కఠినుడని, హోదాలో తక్కువ వాడని, ఆ తక్కువ దేవునికి దాసులుగా ఉన్న మనుష్యులను విడిపించడానికి మంచివాడు,మరింత ఎక్కువ హోదా ఉన్న మరొక దేవుడు యేసుప్రభువును పంపించాడని అతని బోధ. ఈ శుభవార్తను 12మంది శిష్యులు కూడా ఉన్నది ఉన్నట్లు బోధించలేకపోయారని పౌలు ఒక్కడే దీనిని స్పష్టంగా బోధించాడని మార్సియాన్ మహాశయుడు వాదించాడు. కాబట్టి ఇతడు పాత నిబంధన అంతటినీ త్రోసిపుచ్చాడు. కొన్నింటిని ప్రామాణిక గ్రంథాలుగా ఎంచి ఒక బైబిల్‌ను సమకూర్చాడు. ఈ కూర్పులో లూకా సువార్తతో పోలికలున్న ఒక సువార్త, పౌలు వ్రాసిన పది పత్రికలు ఉన్నాయి(హెబ్రీ,తిమోతి,తీతు పత్రికలు లేవు) అనేకమంది జ్ఞాన వంతులు కూడి రెండవ శతాబ్ధంలో తమ కార్యకలాపాలను చురుకుగా కొనసాగించారు. వాగ్‌హమ్మది ప్రదేశంలో దొరికిన వ్రాత ప్రతులను బట్టి వీరికి ప్రస్తుతం మనం వాడుతున్న క్రొత్త నిబంధన ప్రామాణిక గ్రంథాలన్నీ తెలుసుగానీ వాటితో పాటు తమ బోధకుల పుస్తకాలు కూడా వీరు కలిపారు.వీటన్నింటిని బట్టి తొలి అపోస్తులుల వ్రాతలకు, తర్వాత కాలంలో వచ్చిన వ్రాతలకు ఉన్న తేడాను స్పష్టం చేయవలసిన అవసరం ఏర్పడినది. తర్వాత వచ్చిన వ్రాతలను కొందరు వ్యక్తులు దైవ ప్రేరితాలే అని వాదించినప్పటికీ, వాటి విలువ ఏమిటో లెక్క కట్టవలసి వచ్చినది.

2వ శతాబ్ది అంతం నాటికి ప్రామాణిక గ్రంథాలేవో స్పష్టమగుచూ వచ్చాయి.లయోన్స్ నగరానికి చెందిన ఐరేనియస్ అనే పండితుడు నాలుగు సువార్తలను,అపోస్తులుల కార్యములు గ్రంథాలను ప్రామాణికంగా అంగీకరించాలని చూచించాడు. అంతేగాక పౌలు పత్రికలను, ప్రకటన గ్రంథాన్ని మరికొన్ని పత్రికలను( యాకోబు, యూదా)మొదలైనవి కూడా ప్రామాణికాలుగా గుర్తించాడు.మొరటోరి అనే విద్వాంసుడు క్రీ.శ 170 నుండి 210 వరకు నిర్ణయించిన ప్రామాణిక క్రొత్త నిబంధనలో 4 సువార్తలు, అపోస్తులుల కార్యములు, పౌలు పత్రికలు, ఇతర పత్రికలు, ప్రకటన తో పాటు పేతురు వ్రాసిన ప్రకటన గ్రంథము, సొలోమోను జ్ఞానము అనే పుస్తకాలు కూడా ఉన్నాయి. 3వ శతాబ్ది నాటికి తెర్తులియస్,అలెగ్జాండ్రియా నగర వాసి క్లెమెంట్,ఒరిగేన్ మొదలైన వారు నేడు మనకు తెలిపిన క్రొత్తనిబంధన ప్రామాణిక గ్రంధములు చాలా వాటికి స్థానాలు నిర్ణయించేశారు.అయితే బర్నబా వ్రాసిన పత్రిక హెర్మాకాపరిక్లెమెంతు పత్రికలు,మొదలైన పుస్తకాలను కూడా వీరు క్రొత్త నిబంధన ప్రామాణిక గ్రంథములలో చేర్చారు.అందరు ప్రామాణిక గ్రంథములు అని అంగీకరించిన పుస్తకాలకు, వివాదాస్పదాలైన పుస్తకాలకు,అప్రమాణిక పుస్తకాలకు స్పష్టమైన తేడాను యుసేబియస్ పండితుడు తన రచనలతో తెలిపాడు. యాకోబు,యూదా,2పేతురు,2యోహాను పత్రికలను వివాదాస్పదాలుగా అతడు పరిగణించాడు.

## ప్రామాణికత నిర్ణయం

క్రీ.శ 397లో ఎతనేషియస్ అనే భక్తుడు వ్రాసిన ఒక ఉత్తరంలో నేడు క్రొత్తనిబందనలో మనకు ఉన్న పుస్తకాల జాబితా ఉన్నది. హెర్మాకాపరి,డయిడాకి మొదలైన పుస్తకాలను కూడా చదవవచ్చు అని, అయితే మత సంబంధమైన బోధ నిమిత్తం మాత్రం క్రొత్త నిబంధన పుస్తకాలను మాత్రమే అనుసరించాలని ఆ ఉత్తరంలో వ్రాసి ఉన్నది. సిరియా భాష మాట్లాడే సంఘాలలో అయితే ప్రామాణిక పుస్తకాల జాబితా నిర్ణయం మరికొంత ఆలస్యంగా జరిగినది. గ్రీకు భాష మాట్లాడే సంఘాలలో ఆమోదించిన ప్రామాణిక పుస్తకాలే సిరియా భాష మాట్లాడే సంఘాలలో ఆమోదయోగ్యమయ్యేనాటికి 5వ శతాబ్ధం వచ్చేసింది. ఒక్కొక్క పుస్తకాన్ని ప్రామాణిక గ్రంథంగా గుర్తించడం, కొన్నింటి విషయంలో త్వరగాను, కొన్నింటి విషయంలో ఆలస్యంగాను జరిగినది. 2వ శతాబ్ది అంతానికి కొందరు సంఘనాయకులు యోహాను సువార్త ప్రామాణికతను గురించి తర్జన,భర్జనలు పడుతూనే ఉన్నారు. హెబ్రీ పత్రిక అయితే శతాబ్దాలుగా ప్రామాణికత స్థాయికి నోచుకోలేదు. చివరకు ఈ పత్రికలో కనిపించే భావాలు పౌలువేనని, వ్రాసిన వ్యక్తి తెలియని మరొక వ్యక్తి అని వర్గీస్ పండితుడు సూచించడం ఈ పత్రిక ప్రామాణికంగా ఆమోదించబడడానికి దోహదమయినది.2 శతాబ్ది అంతానికి మిగతా ప్రామాణిక గ్రంథాలన్నీ గుర్తించబడిన తర్వాత హెబ్రీ, యాకోబు వంటి పత్రికలకు ఆమోదం లభించినది. ఒక ప్రదేశానికి, వేరొక ప్రదేశానికి యాకోబు,యూదా పత్రికలు స్థానాలు మారుతూ ఉండేవి. 2,3 శతాబ్దాల వరకు ప్రకటన గ్రంథం పట్ల వ్యతిరేకత అలాగే ఉంది.

## నేటి ప్రామాణిక గ్రంథములు

16 వ శతాబ్ధంలో రోమన్‌కేథలిక్, ప్రొటెస్టెంట్ క్రైస్తవ సంఘాలు అప్పటికి ఏర్పడిన ప్రామాణిక గ్రంథాలకు తమ మద్దతును మరొక సారి ప్రకటించాయి. ఈ మధ్య వెలుగులోనికి వచ్చిన పరిశోధనా ఫలితాలు కొన్ని క్రొత్త నిబంధన పత్రాలను నేరుగా శిష్యులు వ్రాసి ఉండకపోవచ్చు అని సూచిస్తున్నాయి. ఇది అప్పటికే జరిగిపోయిన ప్రామాణిక గ్రంథాల నిర్ణయాన్ని సవాలు చేస్తున్నట్టుంది. అయితే 2,3,4 శతాబ్ధాలలో ఒక పుస్తకాన్ని అంచనా వేసేందుకు మూడు విధానాలు ఉపయోగించేవారు.

1. **రచయిత అపోస్తలుడై ఉండాలి** ( ఇది మార్కు, లూకాలకు వర్తించదని స్పష్టమే గానీ అపోస్తలులతో వీరిద్దరికీ సన్నిహిత సంబంధం ఉన్నది)
2. **సంఘాలలో ఆ పుస్తకము వాడకము** ( అనగా ఎక్కువ సంఘాలు ఆ పుస్తకాన్ని గుర్తించాయా?లేదా? అని)
3. **అపోస్తలుల బోధతో ఆ పుస్తకసరిపడుతున్నదా?లేదా అన్నది.**

ఈ మూడు కొలబద్దల ఆధారంగా నేటి ప్రొటెస్టెంట్ క్రైస్తవ లోకం ఆ కాలంలో చేసిన నిర్ణయాలకు అభ్యంతరం చెప్పే అవసరం ఏదీ రాలేదు. దేవుని చేత ఎన్నుకోబడిన ప్రేరేపించబడిన వ్యక్తులకు దేవుడు వెల్లడి చేసిన దానినే ప్రామాణిక గ్రంథాలుగా గుర్తించి అధికారికంగా ప్రకటించిన పుస్తకాలే క్రొత్తనిబంధనలో ఇప్పుడు ఉన్నాయి.

## క్రొత్త నిబంధన కేనన్

అతనేషియస్ క్రీ.శ.367సంఘములకు వ్రాసిన లేఖలో నూతన నిబంధనకు ఇప్పుడు ఉన్న 27 పుస్తకముల జాబితానే ఇచ్చారు.జెరోము.అడస్టీన్ కూడా జాబితాను ఇచ్చినారు.పాలికార్ప్, అలెగ్జాండ్రియాకు చెందిన క్లెమెంట్.ఇగ్నేషియస్ ఇతరుల సంఘ పితరులు ఈ జాబితానే సమర్ధించినారు.ఆది సంఘ పితరులు తమ రచనలతో 36,000 కన్నా ఎక్కువ సార్లు క్రొత్త నిబంధన వచనములు ఉపయోగించినారు.క్రీ.శ.393 లో జరిగిన సినడ్ ఆఫ్ హిప్పో చర్చి కౌన్సిల్‌లో 27 పుపుస్తకముల నూతన నిబంధన జాబితా అధికారికంగా ధృవీకరించబడినది.ప్రస్తుతము అందుబాటులో ఉన్న నూతన నిబంధన మూల ప్రతులు గ్రీకు – 5,300, లాటిన్ వల్గేట్ – 10,000, మిగిలినవి– 9,300, మొత్తం– 24.600

## నూతన నిబంధన గురించి వ్రాసిన సంఘ పితరులు

| పితరునిపేరు | సువార్తలు | అపోస్తులు కార్యములు | పౌలు పత్రికలు | ఇతర పత్రికలు | ప్రకటన | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| జస్టిస్ మార్టిర్ | 268 | 10 | 43 | 6 | 3 | 330 |
| ఇరేనేసియస్ | 1.017 | 44 | 499 | 23 | 65 | 1,819 |
| అలెగ్జాండ్రియాక్లెమెంట్ | 1.017 | 44 | 1.127 | 207 | 11 | 2,406 |
| ఒరిగేన్ | 9.231 | 349 | 7.778 | 399 | 165 | 17,922 |
| హిప్పోలిటస్ | 734 | 42 | 387 | 27 | 188 | 1,378 |
| యుసేబియస్ | 3,258 | 211 | 1.592 | 88 | 27 | 5,176 |
| మొత్తం | 19,368 | 1,352 | 14,035 | 870 | 664 | 36,289 |

ఇవి మొత్తము 14 పుస్తకములు కేవలము రోమన్ కాథిలిక్ బైబిలు నందు మాత్రమే ఉండును.ఫీలో ఎప్పుడూ వీటిని దైవ ప్రేరిత గ్రంధమువలె ఎప్పుడూ ఉదహరింపలేదు.జోసెఫస్ కూడా అపోక్రిపసు లేఖనాలుగా పరిగణించలేదు. నూతన నిబంధన రచయితలు కాని,యేసుక్రీస్తు కాని ఒక్కసారి కూడా ప్రస్తావించలేదు.జామ్నియా యూదా పండితులు గుర్తింపు ఇవ్వలేదు.క్రీ.శ. 4 దశాబ్దాలుగా ఏ క్రైస్తవ మండలి కూడా వీటిని ప్రేరిత గ్రంధాలుగా గుర్తించలేదు.ఇది సంఘపు పితరులు అనేకులు వ్యతిరేకంగా పలికారు.జెరోము కూడా వీటిని గుర్తించలేదు. సంఘసంస్కరణ దినములలో అనేకులు వీటిని తిరస్కరించారు. అందుకే ప్రొటెస్టెంట్ బైబిలు నందు వీటిని చేర్చలేదు.

అ

# అపోక్రిప తిరస్కరణకు కారణములు

వందల సంఖ్యలో పుస్తకాలు తిరస్కరించబడ్డాయి కారణం ఏమిటంటే అవి దేవుని ఆత్మ ప్రేరణ వలన వ్రాయబడలేదనే ప్రామాణికతకు సరితూగక పోవడమే. మలాకి గ్రంథం తర్వాత మత్తయి సువార్త వరకు దాదాపు 400 సంవత్సరాలు దేవుడు మాట్లాడలేదని, ఆ కాలమును చీకటి కాలమని అంటారు. ఆ కాలంటో వ్రాసిన పుస్తకాలు దేవుని ప్రేరణ ద్వారా వ్రాయబడలేదని వాటిని ప్రామాణిక గ్రంథాల లిస్టులో తొలగించారు.

**కేనన్ (ప్రామాణిక గ్రంథములు) యొక్క అర్హతలు:**

1.వ్రాత ప్రతి ఒక దైవ ప్రవక్త చేత వ్రాయబడి ఉండాలి.

2. సంబంధిత రచయిత మాటలు దేవుని కార్యముల చేత దృఢపరచబడాలి

3.వ్రాతప్రతి లోని సందేశము దేవుని గూర్చిన సత్యమును తెలియజేయాలి.

4 తెలియజేయబడిన సత్యము దేవుని శక్తితో నింపబడి ఉండాలి.

5. ఆ సత్యము దేవుని ప్రజలు చేత అంగీకరించబడి ఉండాలి. అపోక్రిప పుస్తకములు

| పుస్తకము పేరు | పుస్తకము పేరు |
|---|---|
| 1 యెస్ట్రాస్ | బారూకు |
| 2 యోస్ట్రాస్ | మనస్షే ప్రార్థన |